కణితి మృతి తీరని లోటు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- మృతదేహానికి ఘన నివాళులు



కాశీబుగ్గ: కణితి విశ్వనాథం భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం మృతి జిల్లాకు తీరని లోటని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని కణితి స్వగృహంలో ఆయన భౌతికకాయానికి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న గొప్పవ్యక్తి కణితి అన్నారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. చివరి వరకు పేదలకు ఉచిత వైద్యం అందించడం ఆయన గొప్ప మనస్సుకు నిదర్శనమని కొనియాడారు. స్థానికంగా ఉన్నటువంటి ఐటీఐ కాలేజీకి స్థలాన్ని ఫ్రీగా అందించారని, లైన్స్‌క్లబ్ ద్వారా ఉచితంగా ఎన్నో సేవలు అందించి జిల్లా అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేకమైన పేజీని రాసుకున్నారని తెలియజేశారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా, ఏదైనా కార్యక్రమం చేపట్టాలంటే ఆయన ఆశీర్వాదం తీసుకునేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు పలాస శ్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్ కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సనపల సింహాచలం, మహిళా అధ్యక్షురాలు బోర చంద్రకళ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పాలిన శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ పలాస మండల అధ్యక్షుడు పైల చిట్టి, ఉంగ సాయికృష్ణ, ఎంఎస్ మూర్తి, సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు దువ్వాడ రవి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ మాధవరావు, బల్లా శ్రీనివాస్, బమ్మిడి సంతోష్‌కుమార్, తూముల శ్రీనివాసరావు, గూన మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

కళింగ నాయకుల నివాళులు

పలాసలోని డాక్టర్ కణితి విశ్వనాథం మృతదేహానికి జిల్లా కళింగ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కిల్లి కృపారాణి, పేరాడ తిలక్, కిల్లి రామ్మోహనరావు, డాక్టర్ జీవితేశ్వరరావు, వజ్జ బాబూరావు, పైల రాజరత్నంనాయుడు, కురమాన బాలకృష్ణ, దువ్వాడ జీవితేశ్వరరావు, రోణంకి వెంకటరమణ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: విశ్వనాథం భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న కృపారాణి, తిలక్ తదితరులు

కంచిలి: మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం మృతికి జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, ఆమె భర్త, వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావులు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. విశ్వనాథం తమకు రాజకీయ గురువు అని, ఆయన పదవీ కాలంలో ఎంతగానో ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నామన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కుత్తుమలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్ తదితరులు

కంచిలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని మండపల్లి సచివాలయం పరిధి కుత్తుమ పంచాయతీలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని సాయిరాజ్ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఇప్పిలి కుపేంద్రుడు, పార్టీ నేతలు మాదిన ధనుంజయ, సూర్యం పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: భావనపాడు పోర్టు శంకుస్థాపన కోసం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూలపేట, విష్ణుచక్రం, నౌపడలో భావనపాడు పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన, బహిరంగ సభ కోసం ఈనెల 19వ తేదీన సీఎం విచ్చేస్తున్నట్లు తెలియజేశారు. పోర్టుతో ఎన్నో ఏళ్ల కల నేరవేరుతుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పోర్టు మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో టెక్కలి, సంతబొమ్మాళి జెడ్పీటీసీలు దువ్వాడ వాణి, పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్‌నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నక్క భీమారావు, పి.రామకృష్ణ, కె.సతీష్, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు



మందస: టంగరాపుట్టి జంక్షన్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరులో ప్రారంభించిన చలివేంద్రం

మందస: మండలంలోని గిరిజన ప్రాంతమైన టంగరాపుట్టి జంక్షన్‌లో చలివేంద్రం కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. పలు గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగిస్తున్న ఈ జంక్షన్‌లో నీరు, మజ్జిగ అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో సర్పంచ్ సవర నవిత, నాగేశ్వరరావు, కొండలోగాం ఎంపీటీసీ సవర ఢిల్లేశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సవర బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఎం.తోటూరులో స్థానిక సర్పంచ్ కాళ్ల గోపి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యువసూర్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.రాంబాబు, పాతిర్ల గిరి, జి.చరణ్, బి.రమేష్, కాళీ, కె.కృష్ణ, నల్ల శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై జాగ్రత్తలు అవసరం



బ్యానర్లు ప్రదర్శిస్తున్న సిబ్బంది

కంచిలి: ఎండలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా వడదెబ్బపై జాగ్రత్తలు అవసరమని జిల్లా మాస్ మీడియా అధ్యక్షుడు పైడి వెంకటరమణ అన్నారు. మండల కేంద్రం కంచిలి పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారులు డాక్టర్ కె.రాజేష్, డాక్టర్ శ్రీనివాస్‌ల అధ్యక్షతన వడదెబ్బకు గురవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను శనివారం వివరించారు. ముందు జాగ్రత్తలపై పోస్టర్లు, బ్యానర్లను పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి ప్రదర్శించారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

కరుణాకర్‌కు సన్మానం



కరుణాకర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మందస: మండలంలోని సొండిపూడి గ్రామానికి చెందిన నగరి కరుణాకర్‌ను పొత్తంగి-సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఆయన పీఎస్‌పురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కలం-గళం పేరుతో కవితలు, పాటలు రాస్తున్న ఆయన అంబేడ్కర్‌కు సంబంధించి ఎన్నో రచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చదువుల విశ్వనాథం, ఉపాధ్యాయులు సోమనాథ్, భీమారావు, సుశాంత్‌కుమార్, ఢిల్లీ, నారాయణరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



కాశీబుగ్గ: అవగాహన డెమో నిర్వహిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

టెక్కలి రూరల్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని అగ్నిమాపక అధికారి ఎస్.మల్లేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు మంటలను ఏవిధంగా అదుపు చేయాలో వివరించారు. అనంతరం ప్రమాదాల జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్‌లో అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలాస ఎస్ఎఫ్‌వో సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలోని బెల్లుపడ కాలనీ నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌వో కె.ప్రశాంత్‌కుమార్, ఏఎస్ఎఫ్‌వో ఆర్.సూర్యారావు, సిబ్బంది కామరాజు, కాశీనాథ్, ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తతతో నష్టాన్ని తగ్గించవచ్చని అగ్నిమాపక శాఖాధికారి ఎస్.వరహాలు అన్నారు. ప్రమాదాలపై పట్టణంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎస్.మోహనరావు, ఎం.రమేష్‌నాయుడు, కె.భాస్కరరావు తదిదతరులు పాల్గొన్నారు.

నవధాన్యాల కిట్లు తయారీపై అవగాహన



రైతులకు కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ యశోద

సోంపేట: మండలంలోని పలాసపురం గ్రామంలో నవధాన్యాల కిట్లు తయారీపై రైతులకు శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. నవధాన్యాలు భూమిలో జల్లడం వలన భూసారం పెరుగుతుందన్నారు. 1500 కిట్లు తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు టి.భవానీ శంకర్, డీపీఎం రేవతి, జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు, ఏడీఏ జగన్మోహనరావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

మందస: మండలంలోని హరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఎల్.యోగి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేటితో గడువు పూర్తి

ఇచ్ఛాపురం రూరల్: అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఆదివారంతో గడువు పూర్తవుతుందని సీడీపీవో పురాణం నాగరాణి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రోస్టర్ విధానంలో అర్హులైన అభ్యర్థులు సాయంత్రం 5 గంటల లోపు రూరల్ ఐసీడీఎస్ కేంద్రానికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా రాణించాలి



యూనిసెఫ్ ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: బాల్యం నుంచే విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకొని శాస్త్రవేత్తలుగా రాణించాలని హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు అన్నారు. యునిసెఫ్ సౌజన్యంతో ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన ఇన్నోవేషన్ ప్రోగ్రాంకు లొద్దపుట్టి ఉన్నత పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్‌లు ఎంపికయ్యాయి. దీంతో భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలు సింగంశెట్టి వాహిని ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలను శనివారం అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్‌పర్సన్ సాడి ఊర్వశి పాల్గొన్నారు.

'దళితుల సమస్యలు పరిష్కరించాలి'



మాట్లాడుతున్న అధ్యక్షుడు మోహనరావు

మందస: దళితుల సమస్యలు పరిష్కరించాలని షెడ్యూల్డ్ కుల సంక్షేమ సంఘం, గిరిజన సంఘం నాయకులు కోరారు. పట్టణంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గెడ్డవూరు, లొహరిబంద ప్రాంతాల్లో దళితుల భూములు, తోటలపై ఆధిపత్య కులాల ఆక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. గతంలో ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన భూములను ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. దళితులకు న్యాయం చేయకపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు కొత్తపల్లి మోహనరావు, ఎరుమాకు తులసీదాసు, గవ్వ భీమారావు, బడియా వల్లభరావు, దైవకటాక్షం, జె.శాంతారావు, ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు సవర జగన్ పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని కిడిసింగిలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి సీదిరి అప్పలరాజు హాజరవ్వనున్న కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి'



కంచిలి: నిరసన చేపడుతున్న సీపీఐ నేతలు

కంచిలి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాపర సుందరలాల్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14 నుంచి చేపడుతున్న ప్రచార భేరీలో భాగంగా మండల కేంద్రం కంచిలిలో శనివారం నిరసన ప్రదర్శనను చేపట్టారు. మోదీని గద్దె దించండి.. దేశాన్ని కాపాడండి అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాలిన నారాయణస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు జాజిమొగ్గల తరిణి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: దేశంలో నిరంకుశ పాలన అందిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని ప్రజా సంఘాల నాయకులు నినాదాలు చేశారు. ఈ మేరకు మండలంలోని రావివలస గ్రామంలో ప్రజాభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడానికి అన్నివర్గాల ప్రజలు ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్.షణ్ముఖరావు, కె.ఎల్లయ్య, ఎ.షణ్ముఖరావు, వై.గోపి, యుగంధర్, గోవిందరావు, జనార్దన్, ధర్మారావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

పరామర్శ




రామారావు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

సోంపేట: మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన న్యాయవాది సనపల రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు శనివారం పరామర్శించారు. వారితో పాటు సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ పాలాకి వెంకటరమణ, సనపల శ్రీరామమూర్తి, కిరణ్ తదితరులు ఉన్నారు.

వలంటీర్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

సోంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇస్కలపాలేం, తాళభద్ర గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఏవో మన్మథరావు, పాపారావులు ఇంటర్వ్యూ చేశారు. అర్హులైన వారికి త్వరలో నియామక ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. వారితో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



కంచిలి: ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బెండి గ్రామానికి చెందిన అల్లాడ మహాలక్ష్మి కొంతకాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో ఇటీవల సాక్షి పత్రికలో 'కన్నీటి కథ' శీర్షికతో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. మండలానికి చెందిన అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరడ గృహలక్ష్మి శనివారం రూ.5 వేల ఆర్థిక సాయంతో పాటు చీర, దుప్పటి అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని పెద్దశ్రీరాంపురం పంచాయతీ పరిధి చిన్నశ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ యోగేంద్ర అనే చిన్నారి కేన్సర్‌తో బాధపడుతున్నాడు. దీంతో రాపాకపుట్టుగ గ్రామానికి చెందిన రామలింగేశ్వర యువజన కమిటీ సభ్యులు ఆ కుటుంబానికి శనివారం రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తెలుకుల బృందావనం, తలగాన లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ

టెక్కలి: ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ సెకండియర్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల డైరక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. 'డేటా అనాలసిస్ యూజింగ్ పైథాన్' అంశంపై 139 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. అలాగే సీఎస్‌ఎం విభాగానికి చెందిన 72 మంది విద్యార్థులకు 'అమెజాన్ వెబ్ సర్వీసెస్' అనే అంశంపై నిర్వహించిన శిక్షణ శనివారంతో ముగిసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడానికి శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఈఈఈ హెచ్‌వోడీ కె.కిరణ్‌కుమార్, ఏపీ ఎస్ఎస్‌డీసీ స్టాక్ వి.అశోక్‌కుమార్, బ్రాంచి కో-ఆర్డినేటర్ అశోక్ గేంగ్ తదితరులు పాల్గొన్నారు.


ఉత్సవాల ఆడియో విడుదల



పాటలు విడుదల చేస్తున్న సీఐ ప్రసాద్

ఇచ్ఛాపురం: గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలు నిమిత్తం ఆడియో విడుదల చేశారు. అమ్మవారి ఆలయంలో వేంకటేశ్వర క్రియేషన్స్ ఆధ్వర్యంలో 6 పాటలతో కూడిన జాతరో జాతరో పాటలను సీఐ ఆర్ఈసీహెచ్ ప్రసాద్, ఎస్ఐ కె.గోవిందరావు చేతులమీదుగా శనివారం విడుదల చేశారు. పాటలను చిన్నాగురుస్వామి రచించగా నీలాపు మనీషా, కొత్త లావణ్యలు గాత్రం అందించారు. హేమంత్‌కుమార్ బాడిత్య, చిన్నా, నిత్యానంద్ బాడిత్యలు సంగీతం సమకూర్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో మేలు



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

సోంపేట: భూసార పరీక్షలతో రైతులకు మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు టి.భవానీ శంకరరావు అన్నారు. మండలంలోని బేసి రామచంద్రాపురంలో మట్టి నమూనా శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.జగన్మోహనరావు, జిల్లా మేనేజర్ రేవతి, మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, ఉద్యాన శాఖాధికారి రేవతి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును తెలియజేస్తూ, స్టిక్కర్ అతికిస్తున్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయన్ని తెలుసుకుంటున్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మారోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం రూరల్: మశాఖపురం గ్రామంలో...



ఇచ్ఛాపురం రూరల్: కీర్తిపురంలో స్టిక్కర్ అతికిస్తున్న ఎంపీపీ బోర పుష్ప



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి గ్రామంలో...



మందస: లొహరిబంద గ్రామంలో...



మందస: సాబకోటలో గ్రామంలో...



కంచిలి: గోకర్ణపురం గ్రామంలో...



సంతబొమ్మాళి: సంక్షేమ పథకాలు వివరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జగన్నాయకులు తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి గ్రామంలో...



కవిటి: బెజ్జిపుట్టుగ గ్రామంలో...



కోటబొమ్మాళి: చీపుర్లపాడు గ్రామంలో...

బహిరంగ ప్రకటన

[illegible]

Bodda Sateesh S/o Venkatarao,
3-142, Narasanna Mukundapuram (Vill),
Kanchili (Md), Srikakulam. Ph: 8074363153